# రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని

# నడపలేరు

- రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించేందుకు సిద్ధం
- 18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం మాది
- రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించాం
- పదేళ్లలో 8లక్షల 20 వేల కోట్ల అప్పు మా నెత్తిపై మోపి నడుం వంగిపోయేలా చేశారు
- ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుంది




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16 :** రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు..ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతులు అండగా ఉంటేనే సాధ్యం గతంలో పదవులు అనుభవించినవాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు వీధి వీధినా నాటకాలకు బయలుదేరారు.పదేళ్ల పాలనలో నెత్తిమీద అప్పు చేతిలో చిప్ప పెట్టారు వాళ్లు పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లయినా కోలుకోలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారిన ఆర్థిక వ్యవస్థగా మార్చి మనకు అప్పగించారు అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారు ఫీజు రీయింబర్స్ మెంట్, రైతు రుణమాఫీ చేయలేని పరిస్థితికి తీసుకొచ్చారు వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత మాది అని చెప్పిన ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహించాం సన్న వడ్లకు రూ. 500



బోనస్ ప్రకటించి రాష్ట్రంలో 60 శాతం సన్న వడ్లు పండించేలా ప్రోత్సహించాం మీరు సన్న వడ్లు పండించడం వల్లే ఇవాళ పేదలకు సన్నంబియ్యం అందించగలుగుతున్నాం వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచింది రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం.. తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఇంతకంటే ఇంకేం కావాలి పదేళ్లలో 8లక్షల 20 వేల కోట్ల అప్పు మా నెత్తిపై మోపి నడుం వంగిపోయే పరిస్థితి తెచ్చారు అప్పులు మన నెత్తిపై పెట్టి ఇవాళ మనల్ని విమర్శలు చేస్తున్నారు ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించేందుకు ఇక్కడికి వచ్చాం రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది 18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏ గ్రామంలోనైనా సవాల్ విసురుదాం.. గ్రామ సభలు పెడదాం, గ్రామాల్లో చర్చ పెడదాం రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించాం చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుంది కొంత కాలమైనా సమయం ఇవ్వరా.. ? సరిదిద్దుకోనివ్వరా? భార్యాభర్తలు మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేది ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించాం ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందం ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యం రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ను ఈ వేదికగా



ఆదేశిస్తున్నా రైతులు పంట మార్పిడి చేయండి భూమి రైతుకు ఆత్మగౌరవం.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుంది రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వాళ్లు సిగ్గులేకుండా మనల్ని విమర్శిస్తున్నారు.









నవభూమి
హైదరాబాద్
17 జూన్ ,2025 సోమవారం|పేజీలు:12
www.epaper.navabhoomi.in


# మంత్రివర్గ ఆమోదం

# లేకుండా చెల్లింపులేంటి?

- మంత్రివర్గ ఆమోదం లేకుండా చెల్లింపులేంటి?
- ఎన్నికల కోడ్ ఉండగా అధికారులకు మౌఖిక ఆదేశాలు ఎందుకు ఇచ్చారు?
- ఏస్‌నెక్ట్స్‌జెన్ మీ పార్టీకి రూ.49 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో ఎందుకిచ్చింది?
- విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుల్లో ఆర్‌బీఐ నిబంధనల ఉల్లంఘన ఎందుకు జరిగింది?
- ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ ప్రశ్నలు
- 2వ సారి ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్ 7 గంటలకుపైగా విచారణ.. 60 ప్రశ్నలు
- ఎదురు ప్రశ్నలు వేసిన మాజీ మంత్రి కేటీఆర్.రేపటిలోగా ఫోన్లు అప్పగించాలన్న ఏసీబీ



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** "ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు మంత్రివర్గ ఆమోదం లేకుండా నిధుల చెల్లింపులు ఎందుకు చేశారు? రేసు నిర్వహణ నుంచి మధ్యలో తప్పుకొన్న ఏస్ నెక్ట్స్‌జెన్ మీ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.49 కోట్లు ఎందుకు చెల్లించింది? ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో మీరు అధికారులకు నేరుగా (మౌఖిక) ఆదేశాలు ఎలా ఇచ్చారు? విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుల్లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలను ఎందుకు ఉల్లంఘించారు?" ..అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు ఏడుగంటలకుపైగా సాగిన విచారణలో వారు ఆయన్ను 60 దాకా ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగంపై ఏసీబీ నమోదు చేసిన కేసులో కేటీఆర్ దర్యాప్తు అధికారుల ఎదుట రెండోసారి విచారణకు హాజరయ్యారు. గతంలో విచారణకు హాజరైన సమయంలో కేటీఆర్‌ను ప్రశ్నించిన అధికారులు.. అప్పుడు ఆయన ఇచ్చిన సమాధానాలు, ఈ కేసులో ఎఫ్‌ఈవో కంపెనీ ప్రతినిధుల నుంచి సేకరించిన పత్రాలు, సమాచారం ఆధారంగా ప్రత్యేక ప్రశ్నావళి రూపొందించి, మరింత లోతుగా విచారించి, సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు.

ఏసీబీ నోటీసుల మేరకు కేటీఆర్ సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో.. తన న్యాయవాది రాంచందర్‌రావుతో కలిసి బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఏసీబీ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్, సీఐయూ డీఎస్పీతో కూడిన ప్రత్యేక బృందం అప్పట్నుంచీ నుంచి సాయంత్రం ఐదున్నర దాకా.. 7 గంటలకుపైగా ఆయన్ను ప్రశ్నించింది. "ఎలాంటి లాభాపేక్షా లేకపోతే ఎఫ్‌ఈవో కంపెనీకి నిధుల చెల్లింపుల్లో నిబంధనలు అతిక్రమించాల్సిన అవసరం ఏమిటి? అసలు మంత్రివర్గ ఆమోదం లేకుండా నిధులు ఎందుకు చెల్లించారు? నిధుల చెల్లింపుల్లో క్విడ్ ప్రోకో జరిగిందా? రేసు నిర్వహణలో త్రైపాక్షిక ఒప్పందం ఏమిటి? అసలు అగ్రిమెంట్‌కు నాలుగు నెలల ముందు ఏర్పాటు చేసిన కంపెనీకి బాధ్యతలు ఎలా ఇచ్చారు? కేవలం రూ.2 లక్షలు క్యాపిటల్‌తో ఉన్న కంపెనీకి బాధ్యతలు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది?" అంటూ దర్యాప్తు అధికారులు అడిగిన పలు కీలక ప్రశ్నలకు కేటీఆర్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారని.. కొన్నింటికి మాత్రం మౌనంగా ఉన్నారని.. కొన్ని ప్రశ్నలకు 'తెలియదు' అనే సమాధానం ఇచ్చారని సమాచారం. కాగా.. ఫార్ములా ఈ కార్ రేసు ఒప్పందాలు మొదలైనప్పటి నుంచి రేసు ముగిసేంత వరకు.. అంటే 2021 నుంచి 2024 వరకు ఉపయోగించిన సెల్ ఫోన్లను అప్పగించాల్సిందిగా కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు ఆదేశించారు. సోమవారం విచారణకు హాజరైన సమయంలో కేటీఆర్ ఫోన్ సీజ్ చేసేందుకు అధికారులు ప్రయత్నించగా.. తాను ఫోన్ తీసుకురాలేదని ఆయన చెప్పినట్లు తెలిసింది. దీంతో.. 2021-2024 మధ్యకాలంలో ఉపయోగించిన సెల్‌ఫోన్లను 18వ తేదీలోగా అప్పగించాలని అధికారులు ఆదేశించారు.విచారణ సందర్భంగా.. దర్యాప్తు అధికారులు అడిగిన కొన్నిప్రశ్నలకు కేటీఆర్ ఎదురు ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం మొత్తాన్నీ అధికారులే చూసుకున్నారని.. హెచ్‌ఎండీఏ నిధులు ఎఫ్‌ఈవోకు పంపించానని, తన సొంత ఖాతాకు కాదని.. ఏసీబీ ఆరోపిస్తున్న ప్రకారం ఎక్కడ తప్పిదాలు ఉన్నాయో స్పష్టం చేయాలని అధికారుల్ని కేటీఆర్ అడిగినట్లు తెలిసింది. స్పాన్సర్ సంస్థ వెనక్కి తగ్గడంతో ఎఫ్‌ఈవో ఒత్తిడి మేరకు మరో స్పాన్సర్‌ను వెతకలేక పోయామని, అందుకే హెచ్‌ఎండీఏ నిధుల నుంచి ఫీజు చెల్లించామని కేటీఆర్ ఏసీబీ అధికారులకు వివరించినట్లు తెలిసింది.విచారణకు హాజరైన కేటీఆర్‌కు దర్యాప్తు అధికారులు బయటి నుంచి భోజనం తెచ్చుకోవడానికి అనుమతించ లేదు. దీంతో ఆయన ఏసీబీ కార్యాలయంలోని క్యాంటీన్‌లోనే మధ్యాహ్న భోజనం చేశారు. పచ్చిపులుసు, టమాట పప్పు, మిక్స్‌డ్ కర్రీ, అన్నం, రెండు చపాతీలు తిన్నారు.

# తెలంగాణ భవన్‌లో కేటీఆర్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** చట్టం మీద గౌరవం ఉంది కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పాము ఇది మూడోసారి విచారణకు పిలవటం మూడుసార్లు కాదు 30 సార్లు అయినా విచారణకు వస్తాం విచారణకు సహకరిస్తాం మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి కమిషన్లు వేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టినంతమాత్రాన ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం ప్రశ్నించకుండా ఉంటారనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం మాత్రమే కెసిఆర్ హరీష్ రావులను కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు నన్ను ఏసీబీ విచారణకు మళ్లీ మళ్లీ పిలుస్తున్నారు నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారు అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు మాకు జైలు కేసులు కొత్త కాదు గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చాను ఫార్ములా ఈ రేసులో తెలంగాణ ను ప్రపంచంలో నెంబర్ వన్ చేశాం మీరు ఇచ్చిన హామీలు మీరు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరేవరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటాం జైలుకు వెళ్లేందుకు నాకు భయం లేదు ఒక్కసారి కాదు వందసార్లు అయినా జైలుకు పోతాం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు మీరు ఇచ్చిన 420 హామీలు దొంగ ఆరు గ్యారెంటీలు మీరిచ్చిన డిక్లరేషన్లు ఇవ్వాల్సిందే.స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయి రాష్ట్ర ప్రజలందరూ రేవంత్ రెడ్డి తీరును గమనిస్తున్నారు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ పెట్టి ఇప్పుడు వాటిని విస్మరించి స్థానిక సంస్థలకు వెళ్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని బీసీ ప్రజలు గమనిస్తున్నారు రైతుబంధును ఎలక్షన్ బందుగా మార్చి ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వేస్తున్న విషయాన్ని రైతులు గమనిస్తున్నారు నెలకు 2500 ఎగ్గొట్టిన విషయాన్ని రాష్ట్ర మహిళలు గమనిస్తున్నారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నువ్వు చేసిన మోసాన్ని నిరుద్యోగులు యువత గమనిస్తున్నారు మీ దగ్గర చెప్పుకోవడానికి సమాధానం లేక డైవర్షన్ పాలిటిక్స్ రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడు ఏదో ఒక కమిషన్ ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నారు కాంగ్రెస్ బిజెపి దొంగనాటకాలు దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టిన మీ ప్రశ్నిస్తూనే ఉంటాం నువ్వు లైట్ డిటెక్టర్ కు సిద్ధం కావాలి

## ఎంఆర్ బేకర్స్ ఘనంగా ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 16 జూన్** హయత్ నగర్ డివిజన్ పాత రోడ్ లో ఎంఆర్ బేకర్ స్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగినదని నిర్వాహకులు మహమ్మద్ హాసన్, ఇస్మాయిల్ తెలియజేశారు. ముఖ్య అతిథులుగా నవజీవన్ రెడ్డి హాజరై అతని చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేయ నైనది. అని తెలియజేశారు, కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతంలో బేకరీ నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు సరసమైన ధరలకు ఈ పరిసర ప్రాంతాల వినియోగదారులకు, సరసమైన ధరలకు అందించాలని కోరారు నిర్వాహకులు మాట్లాడుతూ మా బేకరీ ప్రత్యేకతలు బర్తడే కేక్ డబల్ కామెట్ కుర్మానికా మీటా శుభకార్యములకు ఆర్డర్లపై స్వీట్స్ సప్లై చేయబడును అందుబాటు ధరలో అందించడమే మా ప్రత్యేకత అని తెలియజేశారు ప్రారంభోత్సవంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి సంఘీభావం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు బయలుదేరిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆయన్ను కలిసి తన సంఘీభావం తెలిపారు.ఫార్ములా ఈ– కార్ రేసింగ్ నిర్వహణ,ఒప్పందంలో అవినీతి చోటు చేసుకుందన్న నిందారోపణలతో మాజీ మంత్రి కే.టీ.రామారావుపై ఏసీబీ కేసు బనాయించి నోటీసులు పంపడం తెలిసిందే.ఈ సందర్భంగా సోమవారం ఉదయం విచారణకు హాజరయ్యేందుకు గాను ఏసీబీ డైరెక్టర్ కార్యాలయానికి కేటీఆర్ బయలుదేరడానికి ముందు నందినగర్ లోని నివాసంలో ఎంపీ రవిచంద్ర ఆయన్ను కలిసి తన సంఘీభావం ప్రకటించారు.ఆ తర్వాత తెలంగాణ భవన్ లో కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతున్న సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎంపీ వద్దిరాజు పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్‌గా ప్రియాంక



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:**సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీ.హెచ్. ప్రియాంక



# సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించండి

- ఐటీఐల సిలబస్ అప్‌గ్రేడ్‌కు కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- స్కిల్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సూచన
- ఐటీఐలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** హైదరాబాద్: రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేసి.. దానిని ఐటీఐలను అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఐటీఐలన్నింటికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్లు కాలానుగుణంగా ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని.. ఇందుకోసం ప్రత్యేక కమిటీ నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు మనుమరాలు సహశ్రికకు ఆశీస్సులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనుమరాలు సహశ్రిక పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి కుటుంబ సభ్యుల ఆశీస్సుల మధ్య ఘనంగా జరిగాయి.జూబ్లీహిల్స్ మినిస్ట్రీ ఆఫ్ కిడ్స్‌లో జరిగిన ఈ వేడుకల్లో సహశ్రిక చేత తాత-నాయనమ్మ,వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ,తల్లిదండ్రులు నిఖిల్ చంద్ర -అనీల,అమ్మమ్మలు రేవతిపద్మ, శీలం లక్ష్మీలు కేక్ కట్ చేయించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ వేడుకలకు సహశ్రిక మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని,మేనత్త-మామయ్య బోరిగం మాధవి-విజయ్,బాబాయి-పిన్ని వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత,పిన్ని-బాబాయ్ గాయత్రి-రామ్, మేనమామ వరుణ్, బాబాయ్ లు వద్దిరాజు శివ ప్రీతమ్,వద్దిరాజు గిరినందన్,గాయత్రి గ్రానైట్స్ కంపెనీ ఫైనాన్స్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై అక్షింతలు వేసి తమ ఆశీస్సులు అందజేశారు

## మంత్రి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడలు యువజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరినీ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 16:సోమవారం సెక్రటేరియట్ లో జరిగిన ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ నుంచి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన వాకాటి శ్రీహరి రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు



### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

# కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

- స్థానిక సంస్థలో పనిచేసేందుకు,మున్సిపల్ డివిజన్ పదవుల భర్తికి.ఆశావహుల నుంచిరఖాస్తుల స్వీకరణ
- కాంగ్రెస్‌పార్టీ నుంచి నిలబడే అభ్యర్థులను గెలిపించుకోవాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 16:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి,దుర్గం భాస్కర్ ,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారితో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న డివిజన్ కమిటీలు,మున్సిపల్ కమిటీలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పదవుల భర్తీ గురించి ఆశావహులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గకోఆర్డినేటర్లకునాయకులు ఇచిన దరఖాస్తులు అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు నియమించబడే నాయకులు పార్టీకోసంనిరంతరంకృషిచేస్తూ,రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ తరఫునపోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలనపిలుపునిచ్చారు.ఈ రోజు కుత్బుల్లాపూర్నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ,కొంపల్లి మున్సిపాలిటీ , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ , జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షుల అభిప్రాయ సేకరణ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ







కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కో -ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి , దుర్గం భాస్కర్ , జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు మహిళ నాయకులు పాల్గొన్నారు.

### సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను

# జగద్గిరిగుట్టలో ఏర్పాటు చేయాలి

- ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజా సంఘాల డిమాండ్

**కుత్బుల్లాపూర్ - జున్ 16(నవభూమి ప్రతినిధి )** జగద్గిరిగుట్ట కు మంజూరైన సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీని షామీర్పేట్ లో నిర్వహిస్తున్న కాలేజీని ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన జాతీయ ఓ బి సి అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ గారు, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు గారు, అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అభిజెజేమ్స్ సందర్శించి జగదీర్ గుట్ట పేరు మీద మంజూరైన సాంఘిక సంక్షేమ సంఘం మహిళా డిగ్రీ కాలేజీని జగదీర్ గుట్టమార్చాలని విచ్చలవిడిగా భూకబ్జాదారులు భూకబ్జాలు చేస్తూ సర్వే నెంబర్ 348/1 జగదీర్ గుట్ట లో జరుగుతున్న అక్రమాలను ఆపి కాలేజీ నిర్మించాలని అదేవిధంగా బాల బాలికలకు మంజూరైన గురుకుల పాఠశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసిందని కాలేజీలకు స్థలాలు కేటాయించకుండా భూ కబ్జాదారులకు వత్తాసు పలికిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇంటిగ్రేటెడ్ కాలేజీలను నిర్మిస్తున్న సందర్భంగా మంజూరైన కాలేజీ లకుస్థలం కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి జగదీర్ గుట్ట లో స్థలం కేటాయించాలని కోరారు



### భవనం నిర్మాణం సంక్షేమ మండలి ప్రైవేటు ఇన్సూరెన్స్

# కంపెనీలకు కట్టబేట్టే ఆలోచన విరమించుకోవాలి

**కుత్బుల్లాపూర్ - జూన్ 16:(నవభూమి ప్రతినిధి)** భవన నిర్మాణ సంక్షేమ మండలి ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలక ుకట్టబట్టే ఆలోచనలు విరమించుకోవాలని జగద్గిరిగుట్ట లేబర్ అడ్డా వద్ద మంగళవారం నాడు తలపెట్టిన చలో కార్మిక భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బోరు నిర్మాణనిర్మాణ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావ్, భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బాలాజీ , జంబు, కార్మిక అడ్డా నాయకులు ముసలయ్య, రాములు, ఆశయ్య పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొనడం జరిగింది



# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

### బాచుపల్లి మండల కార్యదర్శి. పి.శ్రీనివాస్

**మేడ్చల్ -నవభూమి బ్యూరో:** బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లి లో జరుతున్న అక్రమ నిర్మాణాల పై మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక అక్రమ నిర్మాణలు, అక్రమ షెడ్లు, రోడ్డుల కబ్జాలు కొనసాగుతున్నాయి. అని అన్నారు. ప్రవేటు భూమి ప్రక్కన ప్రభుత్వ భూమి ఉంటే దానిని కలుపుకొని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న రెవిన్యూ అధికారులు బాచుపల్లి తహసీల్దార్ పుల్సింగ్ చౌహన్, ఆర్ఐ భాను చందర్ వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు లేదు అని అన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదని వారు ఆరోపించారు. అలాగే ఎలాంటి పర్మిషన్ లేకుండా %+%ం6 బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారి పై నిజాంపేట్ మున్సిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు. ఇప్పటికి అయినా రెవిన్యూ అధికారులు అలాగే నిజాంపేట్ మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణల పై వెంటనే



స్పందించి కేవలం నోటీసులకే పరిమితం కాకుండా వాటి పై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తును నిరసన కార్యక్రమలు నిర్వహిస్తామని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ చాంపర్స్ ఫ్రీ స్కూల్ ప్రారంభోత్సవం

◆ ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 14 జూన్** హయత్ నగర్ లోని లెక్చరర్స్ కాలనీ సమీపంలో ఉన్నటువంటి ఆదిత్య నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ చాంపర్స్ ఫ్రీ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా భోనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నరసయ్య గౌడ్ ,హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి , కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల దృష్టిలో ఉంచుకొని ఫీజు పరిమితి ఉండే విధంగా చూడాలని సంబంధిత స్కూల్ యాజమాన్యానికి వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో కడియం రామచంద్రయ్య కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

### ఇంద్రానగర్,సాయి చరణ్ కాలనీల్లో పిఏసి చైర్మన్

# ఆరెకపూడి గాంధీ పాదయాత్ర

**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రా నగర్ మరియు సాయి చరణ్ కాలనీల్లో ప్రజలతో నేరుగా చర్చించి సమస్యలు తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా కాలనీల వాసులు గాంధీ అభినందనలు తెలిపి, ఇప్పటికే కొంతమేరకు అందిన మౌలిక వసతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో, కాలనీల్లో అసంపూర్తిగా మిగిలిన సీసీ రోడ్ల పనులు, డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, మంచి నీటి సరఫరాలో ఉన్న సమస్యలు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ...ప్రజల విజ్ఞప్తుల మేరకు ఈ రోజు పాదయాత్ర నిర్వహించామని, కాలనీల్లో మిగిలిన అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన ప్రారంభించబడతాయన్నారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడం, పొంగుతున్న మ్యాన్‌హోల్స్ పునరుద్ధరించటం, నీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాలనీలకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని





ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాతావరణాన్ని మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా నా దృష్టికి లేదా కార్పొరేటర్ దృష్టికి తీసుకురావాలని, మేము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాం. మీ సంక్షేమమే మా ధ్యేయం మని తెలిపారు. ఈ పర్యటనలో ఆయనకు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఎస్సఆర్ పీ, నాయక్, నాయకులు తదితర కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరపాల్గొన్నారు.

## ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:**-పాలేరు నియోజవర్గం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ఏరువాక కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.అరక పట్టి పొలం దున్నారు. రైతు సోదరులకు, మహిళా కూలీలకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది మంచి వర్షాలు పడి పాడిపంటల ఎగుమతిలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 16 జూన్** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో హయత్ నగర్ డివిజన్ లోని ద్వారకమై నగర్ లో నిర్వహించిన ముందస్తు వర్షకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటార్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని కాలనీవాసులకు మరియు పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు తెలపడం జరిగింది..ఈ సందర్బంగా కార్పొరేటార్ మాట్లాడుతూ వర్షాకాలంలో హయత్ నగర్ డివిజన్ వాసులందరు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాన్ని బహిరంగ ప్రదేశాల్లో వెయ్యకుండా కేవలం స్వచ్ఛ ఆటోలో మాత్రమే వైయాలని.అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో ఏక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిలువ ఉండడం వలన దోమలు వ్యాపించి అనారోగ్య బారిన పడే ప్రమాదం ఏర్పడుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమం లో శానిటేషన్ డి ఈ నీలిమ జిహెచ్ఎంసి ఏఈ హేము నాయక్, చంద్ర శేఖర్, జవాన్ రాజు,కాలనీ అధ్యక్షులు ప్రభూ లింగం , కాలనీ వాసులు ప్రవీణ్ సురేందర్, నాగేశ్వర్ రావు రమణ,ఉమా,శానిటేషన్ సూపెర్వైసోర్లు మధు, శ్రవణ్, రాజ్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ డిగ్రీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 16 జూన్** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో డిగ్రీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు , డిగ్రీ కోర్సులలో అడ్మిషన్ కోసం దోస్త్ ( వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చుని, దోస్త్ మూడవ దశ అప్లికేషన్ చివరి తేదీ 19/06/2025. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో బిఎ , బీకాం, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ ,బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బిబిఎ - బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు గారు తెలిపారు.దోస్త్ సహాయ కేంద్రం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రతి రోజూ పని చేస్తుందని తెలిపారు. వివరాలకు దోస్త్ సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ (9948985954),టెక్నికల్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ (9666 338001) ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## విద్యార్థులపై భారం మోపొద్దు - పాస్ ధర తగ్గించండి

### ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ విద్యార్థుల బస్సు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన

**కుత్బుల్లాపూర్ - జూన్ 16:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీ విద్యార్థుల బస్సు పాస్ ఛార్జీలను భారీగా పెంచిన విషయంపై ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. ఈ పెంపు విద్యార్థులపై మరింత ఆర్థిక భారం మోపేలా చేస్తుందని పేర్కొంటూ స్థానికంగా జీడిమెట్ల డిపో ఎదుట నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మెడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, ప్రస్తుతం సగటు విద్యార్థి నెలకు రూ.600 వరకు బస్సు పాస్ కోసం ఖర్చు చేస్తుండగా, ఇది పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు తీవ్రంగా భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వమే ఉచిత బస్సుల పథకం పేరిట ఆర్థిక భారం ఏర్పరిచి, ఇప్పుడు ఆ లోటును విద్యార్థులపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయాణ హక్కు ను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు ఖర్చును పెంచడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల బస్సు పాస్ ధరను రూ.150గా తగ్గించాలని ఎస్ఎఫ్ఐ గట్టి డిమాండ్ చేస్తోంది. టీఎస్ఆర్టీసీ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వం విద్యార్థులు కాదని, విద్యార్థులకు తక్కువ ధరలకే సబ్సిడీ పాస్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందని, విద్యార్థుల ప్రయాణం అర్థవంతంగా ఉండాలంటే సరసమైన బస్సు ఛార్జీలు అత్యవసరమని స్పష్టం చేశారు.ఈ ర్యాలీకి మండల అధ్యక్ష కార్యదర్శి శివ ,భగత్ నేతృత్వం వహించగా, జిల్లా కమిటీ సభ్యులు వసు, ఉదయి, మల్లేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి




**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూన్ 16:** అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో పలు సమస్యలపై , వినతి పత్రాలు అందుకున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యంగా అంతర్గత రోడ్లు, ఇంద్రమ్మ ఇండ్లు, మౌలిక వసతులు కల్పించాలని డిప్యూటీ కమిషనర్ ను కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో అధికారులు ఈ శ్రీకాంతి ,సూపర్డెంట్ స్వామి నారాయణ ,డి ఈ రఘు పాల్గొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మల్లికార్జున గౌడ్, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్, సతీష్ ఉన్నారు.

## హిందూ శ్మశాన వాటిక సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు విజ్ఞప్తి

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూన్ 16:** కుకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ ను కలసి, మా 133వ డివిజన్‌లోని హిందూ శ్మశాన వాటిక (స్మశానం) కు సంబంధించిన వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించామని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు . సోమవారం ఆయనతో సమావేశమై సమస్యలన్నింటినీ వివరంగా వివరించగా, ఆయన ఎంతో ఆహ్లాదంగా వినడం జరిగిందీ మరియు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశానికి శ్మశాన కమిటీ సభ్యులు హాజరయ్యారని వారి ద్వారానే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు.



### ప్రభుత్వ భూముల కబ్జాలపై

# చర్యలు తీసుకోండి: ఆకుల సతీష్ టీమ్





**మేడ్చల్ - నవభూమి బ్యూరో:** దుండిగల్ మండలం, బౌరంపేట గ్రామంలో సర్వేనెంబర్ 166/15 నందు 4.08 ఎకరాల లావణ్య పట్టా భూమి బొద్దుల లక్ష్మయ్య, నరేష్, మహేష్ అనే వ్యక్తులకి ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఈ సర్వే నెంబర్ నందుమన్యంసత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్వోసీ లేకుండా ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణం పై మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా కూల్చివేసి రెవెన్యూ అధికారులు సహకరించడం, అదేవిధంగా హైకోర్టు నుంచి గెస్ట్ హౌస్ ఆక్రమణ నిర్మాణదారులకి కు లంగా తీర్పు వచ్చేవరకు చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేస్తున్న ఎమ్మార్వో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని మరియు లావణ్య పట్టాదారులు కాకుండా మన్యం సత్యనారాయణ లావణ్య పట్టా భూమి లో నిర్మాణాలపై ఏవిధంగా చర్యలు తీసుకోవద్దని కోర్టుకు వెళ్లడం ఎలా జరుగుతుందని మరియు తక్షణమే లావణ్య పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ మన్య చౌదరికి ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు సర్వే నెంబర్ 283లో పత్తికుంట ఎఫ్టిఎల్ నందు సప్తపది ఫంక్షన్ హాల్ మరియు ఎస్సార్ కాలేజ్ భవనాలు ఆక్రమించుకొని నిర్మించడం కాకుండా చెరువు నందు రోడ్డు వేయడంపై ఫిర్యాదు చేయడమే కాకుండా 2021 లో సప్తపది ఫంక్షన్ హాల్ ని రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారుల సమక్షంలో





సీజ్ చేసిన, అక్రమంగా సీజ్ తొలగించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విధంగా ఒక వైపు లావణ్య పట్టా భూమి మరియు మరొకవైపు పత్తికుంట చెరువు ఆక్రమణ పై పూర్తి ఆధారాలతో ప్రజావాణి నందు కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ మరియు అరుణ్ రావు చందు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రావల్ కూల్, సైదోని గడ్డ తండాల సమస్యలు పరిష్కరిస్తా

**మేడ్చల్- జూన్ 16: నవభూమి ప్రతినిధి:** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్, సైదోని గడ్డ తండాల సమస్యలు పరిష్కరిస్తానని మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రావల్ కోల్, సైదుని గడ్డ తండాలను ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం సందర్శించారు. తాండ లోని అంగన్వాడి కేంద్రాలను డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరానికి కూత వేటు దూరంలో ఉండి రోడ్డు మీద నుండి లోపల రావడానికి స్ట్రీట్ లైట్లు లేక తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామంలోని మురికి నీళ్లను పంట పొలాలకు తరలిస్తున్నారని, ఆ నీళ్ల పారుతుంటే దుర్గంతో వరి కోసే సమయంలో మిషిన్లు రావడం లేదని ఆరోపించారు. మురికి కాల్వల సమస్య తీర్చాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని పేర్కొన్నారు. ఈ సమస్యల ను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు ఎంపీ ఈటల రాజేందర్ సైదోని గడ్డ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నందా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ మాజీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, నాయకులు మోహన్ రెడ్డి హైమావతి షామీర్పేట్ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# భరత్ నగర్ అంగన్వాడిలో బడిబాట

**అల్వాల్, నవభూమి ప్రతినిధి , జూన్ 16 :** అల్వాల్ ప్రాజెక్టు అల్వాల్ సెక్టార్, భరత్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అంగన్వాడీ బడి బాట కార్యక్రమం సిడిపిఓ స్వాతి, సూపర్వైజర్ సుధా కీర్తి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ సుసాన్ నిర్వహించారు. 2 1/2 సంవత్సరాల పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లలకు ఆట, పాటలతో పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని సిడిపిఓ స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తి దవాఖాన డాక్టర్ రూప, ప్రీస్కూల్ పిల్లల తల్లులు, పాల్గొన్నారు.





# సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించిన సి.హెచ్. ప్రియాంక



**హైదరాబాద్, నవభూమి నుంచి జూన్ 16 ::** సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ గా సి. హెచ్. ప్రియాంకా భాద్యతలు స్వీకరించారు. శాఖ స్పెషల్ కమీషనర్ గా ఉన్న డా. హరీష్ ను తెలంగాణ జెన్కో ఎం.డిగా బదిలీచేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీగాఉన్న సి. హెచ్. ప్రియాంకను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నేడు ఉదయం సచివాలయంలో డా, హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ తోపాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి.గా భాద్యతలను స్వీకరించారు.స్పెషల్ కమీషనర్ గా భద్యతలు స్వీకరించిన ప్రియాంక కు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎం.డిగా వెళ్లిన డా. హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమీషనర్‌గా భాద్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడిగా తన నియామకానికి మద్దతు తెలిపినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను అభినందించారు. బండి రమేష్ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.

# పశు సంవర్ధక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి

## అభినందించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:**సోమవారం సచివాలయంలో పశు సంవర్ధక శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టిన మంత్రి వాకి టి శ్రీహరి ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





### తొమ్మిది రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లోకి రైతు భరోసా

# మొత్తం డబ్బులు జమ చేస్తాం

- రైతు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా
- కాంగ్రెస్‌కు వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం
- రైతు నేస్తం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని అన్నదాతల అందరి ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రైతు నేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటనొక్కగానే రైతు ఖాతాల్లోకి టింగ్ టింగ్ మంటూ రైతు భరోసా నిధులు జమ అవుతాయని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలోని సాగు యోగ్యమైన, రైతన్నలు సాగు చేసుకుంటున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ అవుతాయి, ఎలాంటి లిమిట్ లేదు అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు ఎకరాకు 12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయి అన్నారు. భూమిలేని నిరుపేదలు వారు వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదలకు కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం 3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ పోతే ఇక మాకు పుట్టగతులు ఉండవని పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం రాష్ట్ర ప్రజలు గుర్తించాలి అన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఈ ప్రభుత్వం నిటారుగా నిలబడింది అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు అరచేతిలో పెట్టుకొని ఆశీర్వదించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలకు కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తుంటే టిఆర్ఎస్ నేతలు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు.. వారు దయ్యాలు అని ఆ పార్టీ నేతలే చెప్పారు, ఆ దయ్యాలు నేడు వికటట్టహాసం చేస్తున్నాయి, దయ్యాలు ఊర్లో ఉంటే అరిష్టం ఆ దయ్యాలను ఊరి పొలిమేరలోకి రానివ్వకుండా తరిమికొట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.రైతులు సుభిక్షంగా ఉండాలి పంటలు పచ్చగా పండాలి రైతన్నలు ఆనందంగా ఉండేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది అని తెలిపారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు.రైతులు అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే రైతులు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలకు విడదీయరాని అనుబంధం ఉంది అని అన్నారు.ఉచిత కరెంటు, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, మద్దతు ధరకు తో పాటు సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు.ఎవరు ఊహించని విధంగా గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ఆపకుండా రైతు సోదరుల కోసం అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు అధికారంలోకి వచ్చిన మూడు నాలుగు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసాం అన్నారు.ఇంతటి గొప్ప సాహసం భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదు అన్నారు.గత పాలకులు వెళ్లేముందు రైతు భరోసా వదిలేసి వెళ్లిపోతే క్యాబినెట్లో తీర్మానం చేసి రైతు భరోసా కింద 13,088 కోట్లు జమ చేసాం అన్నారు. సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ కింద 1,199 కోట్లు విడుదల చేసాం అని తెలిపారు.టిఆర్ఎస్ నేతలు రైతుల భీమా గురించి మర్చిపోయారు, ఆ రాడు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా పంట నష్టం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడైనా పంట నష్టం జరిగితే లెక్క గట్టి రైతుల ఖాతాల్లో జమ చేశారు, కానీ 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు ఆలోచన చేయలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పంట నష్టం కింద 260 కోట్లు విడుదల చేశాం, రైతుల ఇన్సూరెన్స్ కోసం 2,181 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు.రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్రంలోని 29 లక్షల పంపుసెట్లకు ఉచితంగా 24 గంటల కరెంటు సరఫరాకు 16,691 కోట్లు రైతుల పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖ అధికారులకు చెల్లింపులు చేస్తుందని తెలిపారు.నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు 11 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు.

# పాప నాశేశ్వర ఆలయంలో రుద్ర చండీ హోమం

- ముఖ్య అతిధిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** ఐడీఎల్ రంగాధముని చెరువు రోడ్‌లోని శ్రీ పాప నాశేశ్వర దేవాలయం (పాప గుడి)లో సోమవారం శ్రీ రుద్ర చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానంతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ రుద్రాభిషేకం నిర్వహించి, పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. హోమ మహోత్సవంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, %ూవీజ% చైర్మన్ పుష్పా రెడ్డి, తూము సంతోష్, ఎండీ మొయిజ్, సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, సుంకన్న, మొయినుద్దీన్, తూము కొండల్, తూము సచిన్, జోజమ్మ, భారతమ్మ, ఆలయ కమిటీ సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ మల్లు రవిని కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్




**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం రాజ్యసభ సభ్యుడు మల్లు రవిను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా తన నియామకానికి మద్దతు తెలిపినందుకు మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లు రవి ఆయనను అభినందించారు. పార్టీలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ అభివృద్ధి విషయాలపై చర్చించారు.

## బాణా సంచా కాల్చిన బీఆర్ఎస్ శ్రేణులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** ఏసీబీ విచారణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విచారణ ముగిసిన తర్వాత కేటీఆర్ తెలంగాణ భవన్ చేరుకున్నప్పుడు బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మొదట మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,ఆ తర్వాత కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బాల్క సుమన్,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,కంచర్ల భూపాల్ రెడ్డి, నన్నపనేని నరేందర్,భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## మృతిచెందిన శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి మల్లా రెడ్డి

**మేడ్చల్ - జూన్ 16:**(నవభూమి ప్రతినిధి) మండలం గౌడవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మలిగే శ్రీను ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి శ్రీను మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



### మాసోత్సవ కార్యక్రమాల సందర్భంగా పలువురు కళాకారులకు

# పురస్కారాలు అందజేసిన నిర్వాహకులు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖులు సంగీతం రాజు ,సూర్య కుమార్ కరుణకు,సంస్కృతాంధ్ర భాషా కోవిదులు, వైదిక కార్యక్రమ నిర్వాహకులు, సుబ్బారావు అనురాధ కు, నందగిరి వీరభద్ర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు శ్రీ నివాస్ శర్మ కళ్యాణికి, నిర్మల్ వాస్తవ్యులు శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి ప్రియ శిష్యులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత, విశ్రాంత అధ్యాపకులు, గాదె ప్రమోద్ సరళలకు నలుగురికి ఉత్తమ దాంపత్య జీవన సాఫల్య పురస్కారములు మరియు వరంగల్ వాస్తవ్యులు శ్రీమయూరి నాట్య కళా క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు కే అరుణ రాజ్ కుమార్ కి ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారం శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసి సత్కరించారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు. పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి..ఉత్తమ దాంపత్య జీవన సాఫల్యపురస్కార గ్రహీతలు సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా గర్వము గా ఉన్నదని మరియు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని మరియు దేవాలయ అభివృద్ధికి





మేమంతా సహకరిస్తామని అన్నారు. భైంసా వాస్తవ్యులు గుజ్జలవార్ సాయినాథ్ సంధ్య, ముత్యం సాంబశివరాజు సవిత, కొత్త వార్ శ్రీనివాస్ రమాదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ కొత్త శాఖ ప్రారంభం

◆ **7వ బ్రాంచ్‌ను ప్రారంభించిన టీపీసీసీ ప్రతినిధి డా. సత్యం**

**కూకట్ పల్లి, జూన్ 16, (నవభూమి ప్రతినిధి) :** పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నూతన శాఖ బాచుపల్లిలో ప్రారంభమైంది. సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని, కార్యాలయాన్ని ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాంతీయ వ్యాపార అధిపతి మేరీ విక్టోరియా జార్జ్, బ్రాంచ్ హెడ్ సంతోష్ రెడ్డి, క్రెడిట్ మేనేజర్ గంట శ్వేత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం మాట్లాడుతూ...కొత్త శాఖ వినియోగదారులకు నమ్మకమైన సేవలందిస్తూ వ్యాపారాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నామనితెలిపారు. బాచుపల్లి బ్రాంచ్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. హౌసింగ్ ఫైనాన్స్ విభాగాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో ఎమర్జింగ్ మార్కెట్లు పేరుతో సంస్థ ఓ ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించిందని, ఇందులో భాగంగా ఎల్‌బీనగర్, నర్సింగి, శేరిలింగంపల్లి, బాచుపల్లి, కోంపల్లి, ఘట్‌కేసర్, శంషాబాద్‌లలో కొత్త శాఖలు ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. రూ.15 లక్షల నుండి రూ.15 కోట్ల వరకు గృహ మరియు వాణిజ్య రుణాలు ఈ శాఖల ద్వారా మంజూరవుతాయని, ప్రతి శాఖ చుట్టూ 50 కి.మీ. పరిధిలోని ప్రాపర్టీలకు సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. భారతదేశంలో బ్యాంకింగ్ రంగం పటిష్టంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 వరకు తెలంగాణ అభివృద్ధికి దిశానిర్దేశం చేశారన్నారు. ఈ రాష్ట్రంలో వ్యాపారవేత్తలకు అనేక అవకాశాలు ఉన్నాయని డా. సత్యం పేర్కొన్నారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులే

# పూర్తి చేసుకునేలా వెసులుబాటు

- ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సహాయం
- 2.65 లక్షల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు 71 వేల ఇండ్లు గ్రౌండింగ్
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కంట్రాక్టర్ మోడ్ నుంచి లబ్ధిదారులు నేతృత్వంలోని నిర్మాణం ( బి ఎల్ సి) మోడ్ లో చేపట్టి పూర్తిచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం , మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్నివిస్మరించారని రాష్ట్రంలో అవసరమైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చేసిన వాగ్దానాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. పది సంవత్సరాలలో 60 వేల ఇండ్లను మాత్రమే అరకొరగా పూర్తి చేశారని త్రాగునీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ , విద్యుత్ వంటి కనీస సదుపాయాలను విస్మరించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులు కల్పించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న 1.61 లక్షల ఇండ్లను రూ. 640 కోట్లతో పూర్తిచేసి 98 వేల మంది లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇంకా 69 వేల ఇండ్లు అసంపూర్తిగా వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వీటిని బి ఎల్ సి మోడ్‌లో పూర్తిచేస్తామని తెలిపారు. ఇందుకోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించాలని ఈ ప్రక్రియను వీలైనంత త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

2.65 లక్షల ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 2.65 లక్షల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 71వేల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని దాదాపు మూడు వేల ఇళ్లు గోడలు, శ్లాబ్‌ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.

## శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదరపు తరగతి గదుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ సంస్థల సహకారంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం. శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో రెండు అదరపు అంతస్తుల నిర్మాణానికి న్యూ ల్యాండ్ పరిశ్రమ కోటి రూపాయలు అందించేందుకు అంగీకరించిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పట్టా పొందిన

### యువ పరిశోధకుడు మొహమ్మద్ సలీమ్



**హైదరాబాద్ జూన్ 16నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో నిబద్ధతతో పరిశోధనలు నిర్వహిస్తున్న మొహమ్మద్ సలీమ్‌కు చెన్నైలోని ప్రతిష్టాత్మక సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పీహెచ్.డి ప్రదానం చేసింది. అతని డాక్టరల్ థీసిస్ హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ పవర్ ఫ్లో కంట్రోల్ అండ్ పీఐ కంట్రోలర్ ట్యూనింగ్ ఇన్ గ్రిడ్-ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్. ఈ డిగ్రీని 2025 జూన్ 14న జరిగిన విశ్వవిద్యాలయ 34వ స్నాతకోత్సవం సందర్భంగా అధికారికంగా ప్రదానం చేశారు. డా. మొహమ్మద్ సలీమ్ తండ్రి దివంగత అగ్బాల్, తల్లి జమీలున్నిసా బేగం. విద్యా రంగంలో తన ప్రభావవంతమైన పరిశోధనల ద్వారా విశేష గుర్తింపు పొందారు. అతని అనేక పరిశోధనాత్మక రచనలు స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ వంటి ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన వ్యవస్థల రంగంలో ఆయన చేసిన శాస్త్రీయ కృషి ఈ రంగ అభివృద్ధికి గణనీయంగా దోహదపడింది.

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌ని కలిసిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు

**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ని బొల్లారం మున్సిపల్ మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మా అంబి మహిళా సేవా సమితి అధ్యక్షులు దిననాథ్, మహిళలతో కలిసి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ కి పుష్పగుచ్చం అందచేసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మా అంబి మహిళా సేవా సమితి మహిళలు తదితరులు ఉన్నారు.



## త్వరలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల

# అదనపు తరగతి గదుల ప్రారంభం

- ప్రాతిపదిక పాలిటెక్నిక్ కళాశాల శాశ్వత భవనం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు : నవభూమి ప్రతినిది** పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా.. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని.. అతి త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్ చెరుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో.. గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి తరగతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని కొన్ని గదులను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. తోషిబా పరిశ్రమ సహకారంతో 14 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూమిని సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నీలం మధు ముదిరాజ్



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా హైదరాబాద్ ఆరామ్ గార్ లోనీ మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నీలం మధుని మంత్రి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకుని సాదరంగా ఆహ్వానించి ఇరువురు శాలువలతో సత్కరించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తూ మన వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేద్దామని చర్చించుకున్నారు.

# త్వరలో 2 నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన

- ప్రారంభోత్సవానికి సిద్ధంగా చక్రపురి కాలనీ, రామచంద్రపురం, బీరంగూడ గోశాల సబ్ స్టేషన్లు
- విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 11 కోట్ల రూపాయలతో నూతన విద్యుత్ స్తంభాలు
- వర్షాకాలంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ లతోపాటు.. 11 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తో మొదలు డివిజన్ వరకు విద్యుత్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి.. విద్యుత్ స్తంభాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు.ప్రధానంగా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలతో పాటు తుప్పు పట్టిన స్తంభాలా స్థానంలో నూతన స్తంభాలు, వదులుగా ఉన్న వైర్ల స్థానంలో నూతన వైర్లు ఏర్పాటు చేసేందుకు పటాన్ చెరు డివిజన్ పరిధిలో రెండు కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. గత వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలోనూ ఇదేవిధంగా పనిచేయాలని సూచించారు. త్వరలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రపురం మండల పరిషత్ ఆవరణలో 15 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీ, పోచారం గ్రామ పరిధిలో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని.. త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండడంతో పాటు.. ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పటాన్ చెరు డిఈ భాస్కర్, ఏడీఈలు తులసి రామ్, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరించిన డా. ముప్వా రామారావు

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 16:-** జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్‌ని సోమవారం స్థానిక మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ నందు జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముప్వా రామారావు కళా జాతర పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముప్వా రామారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను బయటి ప్రపంచాని కి తెలియజేసిన ఘనత కళాకారులకే దక్కిందని జన విజ్ఞాన వేదిక కూడా కళాకారుల ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ జూలై 5న, మిర్యాలగూడలోని కళాభారతి లో నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న నలగొండ నరసన్న దరువు అంజన్న, అనువోజు వెంకటేశం మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో,అంకె పాక కోటేష్, కందుకూరి సుదర్శన్,ఆదిమల్ల యల్లయ్య, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, హా లియా మాజీ కౌన్సిలర్ వఱ్ర వెంకటరెడ్డి,సోమేశ్, తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య

**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** మద్యం మత్తు, కుటుంబ కలహాల మధ్య ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కే బి హెచ్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కే పి హెచ్ బీ ఫేజ్ 3, రోడ్ నంబర్ 5లోని ఎల్ఐజి 379, ఎల్ఎన్ఎస్ నిలయం వద్ద నివాసముంటున్న కొత్తపల్లి లక్ష్మీగౌరి అనే మహిళ కే పి హెచ్ బీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె 2014లో కొత్తపల్లి చిన్నబాబుతో (29) వివాహం జరిగింది. వారికి ఓ కుమార్తెతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి కే పి హెచ్ బీ ప్రాంతంలో నివాసముంటున్నారు. భర్త చిన్నబాబు జనరేటర్ ట్రక్క్ డ్రైవర్‌గా పనిచేస్తూ తరచూ మద్యం సేవిస్తూ కుటుంబంలో కలహాలకు దారి తీసేవాడు. తాజాగా జూన్ 15న పిల్లలకు బ్యాగులు కొనేందుకు ఎర్రగడ్డకు వెళ్లగా అక్కడ భర్త చిన్నబాబు తగాదా పెట్టి ఆమెను చిన్న కుమారుడిని అక్కడే వదిలేసి బైక్‌పై వెళ్లిపోయాడు. తరువాత ఆమె ఇతరుల ఫోన్ ద్వారా భర్తను సంప్రదించగా అతడు మద్యం సేవించి ఉన్నాడని, వారు బస్‌లో తిరిగి రావాలని చెప్పాడని పేర్కొంది. తరువాత రాత్రి 11:30 ప్రాంతంలో మద్యం మత్తులో ఇంటికి వచ్చిన భర్త తీవ్ర కలతతో నేను చచ్చిపోతే నీవు సంతోషపడతావు అంటూ కోపంతో కూరగాయల కత్తితో తన ఎడమ చేయిని కోసుకున్నాడు. తలుపు మూసేసి గదిలోకి వెళ్లిపోయాడు. గతంలో కూడా ఇలాగే గదిని లోపల నుంచి తాళం వేసి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన ఉన్నట్టు ఆమె తెలిపింది. ఐతే ఈసారి ఆమె కిటికీ ద్వారా తలుపు తీసి చూడగా భర్త చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉన్నాడు. భయంతో ఆమె భర్తను కాపాడేందుకు ప్రయత్నించగా పక్కింటి వాచ్‌మన్ సహాయం కోరినా స్పందించలేదని తెలిపింది. అప్పటికే కుమార్తె లోపలికి వెళ్లి కత్తితో చున్నీ కోసి అతడిని కింద పడేసింది. భర్త తలపై గాయమై రక్తస్రావం జరిగింది. అపార్టుమెంట్ నివాసితుడు అవినాష్‌కు సమాచారం ఇవ్వగా ఆయన 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది అక్కడికి వచ్చేసరికి చిన్నబాబు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. భర్త మద్యం మత్తు, కోపంతో ఆత్మహత్య చేసుకున్నాడని, తనకు ఎటువంటి అనుమానం లేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కేసు దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ బాబు రావు తెలిపారు.



# ఈ ఫార్ములా కేసులో విచారణకు హాజరైన కేటిఆర్

## కేటిఆర్ కలిసిన మేడ్చల్ టీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్ , ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ - జూన్ 16:** (నవభూమి ప్రతినిధి) రేవంత్ సర్కార్ అక్రమంగా పెట్టిన ఫార్ములా-ఈ కేసులో మరోసారి విచారణకు హాజరైన అనంతరం, నందినగర్ నివాసానికి చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఏమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాజీ ఏమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు ఉన్నారు.



# ఫోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్

**మేడ్చల్ - నవభూమి బ్యూరో:** మున్సిపల్ అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అగౌరవపరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఘట్కేసర్ ఉమ్మడి మండలం టిడిపి అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రజావాణి లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించకుండా ప్రజా ప్రతినిధులను అగౌరపరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా స్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజమని,అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రోటోకాల్కు తిలోధాకలిస్తుందని ధ్వజమెత్తారు హక్కులను విస్మరించడం తో పాటు అధికార పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థులను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్విరుద్ధంగాభాగస్వాములను చేయడం సరికాదని హితవు పలికారు.ఇటువంటి చర్యలతో రాజకీయసమస్యలుఉత్పన్నమవ్వడంతో పాటు శాంతి భద్రతల సమస్యలు నెలకొనే అవకాశముందని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని రాజ్యాంగ హక్కులను కాపాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమేకలనరసింహారావు,కందాడి సుదర్శన్ రెడ్డి,పల్లె మధు,కట్ట హరినాద్ రెడ్డి,అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు





# అర్జీలను పరిశీలించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు ఆదేశం





**మేడ్చల్- నవభూమి బ్యూరో:** ప్రజావాణిలోస్వీకరించినధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (86) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగవివరంగాతెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు యూనిట్స్‌ని ప్రారంభించిన మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి "రైతు యూనిట్స్" ని ప్రారంభించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రభృతులు/






# చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాస శేఖర్ ఏకగ్రీవ ఎన్నిక





**ఉప్పల్, నవభూమి, జూన్ 16** ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్ మాల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రముఖ దళిత ఉద్యమ నేత మాస శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం వ్యవస్థాపకులు, సీనియర్ నాయకుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నిక ప్రక్రియలో సంఘ సభ్యులంతా శేఖర్ మాస నాయకత్వాన్ని బలపరుస్తూ తమ అధ్యక్షుడిగా ఏకవాక్య తీర్మానంతో ఆమోదించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ అనాదిగా ఐక్యతకు, అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తున్న చిల్కానగర్ మాల సంక్షేమ సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక అనడాన్ని విలువైన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధి, సంఘం సభ్యుల ఐక్యత తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో మాలల ప్రాతినిధ్యం కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కోశాధికారిగా కోంద్ర కనక రాజు, ఉపాధ్యాక్షులుగా అనుముల వీర ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కోంద్ర రాములు, పడిగం రామ్ నరసయ్య, నక్క సుందర్, కొంగర రామచంద్రం, దేవుళ్ళ పురుషోత్తం, పొడి శెట్టి కృష్ణ, రామకృష్ణ, థామస్, బెజ్జం రవికుమార్, మాస దామోదర్, మురళి పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన కాసాని



**కుత్బుల్లాపూర్ - జూన్ 16:(నవభూమి ప్రతినిధి)**పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరి ని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# దేశంలో మొదటి సారి జనగణనతో పాటు కుల గణన కూడా ప్రవేశపెట్టిన మోడీకి ధన్యవాదాలు

**కుత్బుల్లాపూర్ - జూన్ 16:నవభూమి ప్రతినిధి:**మంగళవారం వెలువడనున్న జనగనన నోటిఫికేషన్ విజయవంతం కావాలని కోరుకుంద ఏ సామజిక వర్గం లెక్క ఏందో తెలుస్తుంది తగువులన్నీ ముగుస్తాయి నమ్మకం, ఏ లెక్క ఐన 50%మించి రిజర్వేషన్స్ ఇవ్వకుండా ఆ 50%లోనే ఏ వర్గానికి ఎంత కోటా ఇవ్వాలి అనే లెక్క తేలనుంది ఇప్పటి లెక్కనే మిగతా 50%లో అందరికి హక్కు ఉంటుంది అదే అసలు భారత రాజ్యాంగం

కేంద్రం జనగనన చేపట్టినా స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలు పక్షపాతం లేకుండా పరదర్శకంగా నిర్వహించాలని దేశం వివిధ రాష్ట్రాల్లో అక్రమంగా నివసిస్తున్న బాంగ్లాదేశ్, రోహింగ్యా, పాకిస్తాన్ ఇతర) చొరబాటు దారులు గుర్తించి దేశ భద్రతకు, దేశ సమైక్యతకు,స్థానికపౌరులకు,నష్టం,కలగకుండా ఓటు బ్యాంకు రాజకీయాలు తావివ్వకుండా ప్రతిపక్ష పార్టీలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చూసే బాధ్యత వహించాలని దుండిగల్ మున్సిపల్ బిజేపి అధ్యక్షులు పీసరా కృష్ణా రెడ్డి

# ఘనంగా సత్కరించిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కి కార్మిక గనులు ఉపాధి కల్పన శిక్షణ ఫ్యాక్టరీలు జియాలజీ శాఖలను కేటాయించిన సందర్భంగా సోమాజిగూడ లోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన గోపోజు రమేష్ బాబు తదితరులు

# అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 16:** అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్, చందానగర్, హాఫీజ్ పేట్, మాదాపూర్ డివిజన్లలో నెలకొన్న సమస్యలు, చేపట్టవల్సిన అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పిఏసి చైర్మన్ గాంధీ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికార యంత్రాంగం అన్ని విభాగాల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలపై అధికారులు నిర్లిప్తతను వీడాలని తెలిపారు. మంజీర రోడ్డు నిర్మాణం పనులలో వేగం పెంచాలని, పెండింగ్ రోడ్ల పనులు పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు.వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో చందానగర్ సర్కిల్ ఈఈ ఇంద్రబాయి, డీఈలు దుర్గాప్రసాద్, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్, సంతోష్ రెడ్డి, ప్రతాప్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.





# నిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో అన్నవితరణ చేసిన పార్లపల్లి నారాయణ దంపతులు

## పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్, లైన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు



**పంజాగుట్ట-నవభూమి:** దివంగత పర్లపల్లి మల్లయ్య 19వ వర్ధంతి పురస్కరించుకొని వారి కుమారుడు పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, లయన్ పర్లపల్లి నారాయణ, కోడలు ఆశారాణి నిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్-



మెగాసిటీ ల సంయుక్త ఆధ్వర్యంలో నిమ్స్ హాస్పిటల్ రోగుల సహాయకులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. సుమారు 200 మందికి పైగా ఆహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా లయన్ పర్లపల్లి నారాయణ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చి విద్యాబుద్దులు నేర్పించి నా ఎదుగుదల కారణమైన తల్లిదండ్రుల పేర సేవా కార్యక్రమాలు చేయడం ఎనలేని తృప్తినిస్తుందన్నారు. సమాజంలో ఎంతో మంది ఒకపూట భోజనానికి ఎదురు చూసే పరిస్థితి వుంది కాబట్టి ఆర్థిక వెసులుబాటు వున్న ప్రతీ ఒక్కరూ అన్నార్తులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. నిమ్స్ హాస్పిటల్ కు రోజూ వందలమంది అనారోగ్యంతో బాధపడే ఆత్మీయులతో వందల కిలో మీటర్ల దూరం నుండి వస్తారు. అటువంటి వారికి పేషంట్స్ ను విడిచి బయటకు వెళ్లి భోజనం చేయగలిగే అవకాశం ఉండదు కాబట్టి ఇటువంటి ఆహార పంపిణీ కార్యక్రమాలు చేయడానికి నిమ్స్ హాస్పిటల్ సరైన ప్లేస్ అని ఆదర్శ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డా కుసుమ భోగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి నారాయణ దంపతులు,డా.కుసుమ భోగరాజు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన డీసీసీబీ ఛైర్మన్ సత్తయ్య



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 16 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యకార శాఖలు, క్రీడలు, యువజన సేవల శాఖల మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని వారి ఛాంబర్‌లో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పీజీ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష విజయవంతం

## 96 శాతం విద్యార్థుల హాజరు

**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణలో పీజీ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న టీజీ పీజీఈసెట్ 2025 సోమవారం విజయవంతంగా కొనసాగింది. జేఎన్టీయూహెచ్ నిర్వహిస్తున్న ఈ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు రెండు సెషన్లలో మొత్తం 12,246 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 11,359 మంది హాజరయ్యారు. ఉదయం సెషన్‌లో జియో ఇంజినీరింగ్, ఫార్మసీ పరీక్షలు జరిగాయి. 7934 మంది నమోదు చేసుకోగా 7630 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో సివిల్, ఎలక్ట్రికల్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ పరీక్షలు జరిగాయి. ఇందులో 4512 మంది నమోదు చేసుకోగా 3996 మంది హాజరయ్యారు. పరీక్షల సందర్భంగా టీసీహెచ్‌ఈ ఛైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితర అధికారులు పర్యవేక్షణ నిర్వహించారు. కన్వీనర్ డా. అరుణ కుమారి ఈ విషయాలను వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలు ఉచిత ఇంటర్నెట్ సేవలు

- ◆ విద్యార్థులకు చేయుతనివ్వనున్న ఆసరా ఫౌండేషన్
- ◆ చైర్మన్ జగన్ మోహన్ రావు సహకారంపై ప్రశంసలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 16 (నవభూమి ప్రతినిధి):** మండల పరిధిలోని దండుమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఇంటర్నెట్ సేవలు అందించారు. నిరుపేద విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విద్యాబోధన జరగడానికి ఇంటర్నెట్ సేవలు అవసరమని ఆసరా ఫౌండేషన్ చైర్మన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అరిశనపల్లి జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ప్రత్యేకంగా తన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాల సేవలు అందించేందుకు ముందుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యనందిస్తున్న పాఠశాలల్లోని విద్యార్థులతో పోటీపడడానికి అంతర్జాల సేవలు ఎంతో అవసరం అని ఆయన అన్నారు. పాఠశాలలో డిజిటల్ స్క్రీన్స్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నప్పటికీ ఇంటర్నెట్ సదుపాయం లేనందున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించినట్లు వివరించారు. గ్రామంలోని రెండు పాఠశాలలలో 100 ఎంబిపిఎస్ వేగం గల రౌటర్లను, ప్రతి తరగతి గదికి అలాగే కంప్యూటర్ ల్యాబ్ కి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా ఉపాధ్యాయులకు ఇంటర్నెట్ వాడుకుంటూ తన అక్షర ఇంటర్నేషనల్ విద్యాసంస్థల్లో ఎలాగైతే ఇంటర్నెట్ సేవలు వినియోగించుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో భోదన జరుగుతుందో అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా జరగాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. కాగా జగన్ మోహన్ రావు తన స్వగ్రామమైన దండుమైలారంలోని ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి వరకు చదివారు. గతంలోనే సుమారు రూ. 70 లక్షలతో పాఠశాల పునర్నిర్మాణం చేసి, నేటికి పాఠశాలకు తగిన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పాటశాలల్లో ఇంటర్నెట్ సేవలు ఉచితంగా అందిస్తున్న ఆసరా ఫౌండేషన్ చైర్మన్ అరిశనపల్లి జగన్ మోహన్ రావుకి పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్





**ఇబ్రహీంపట్నం, జూన్ 16 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తాను నూతనంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నగరంలోని ఆయన నివాసంలో సోమవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ తనను పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తానని అన్నారు. తన పదవికి సహకరించినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి సీతక్క లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రుకు సూచించినట్లు ఆయన వివరించారు.

# విజయవంతంగా ప్రజావాణి

- ◆ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల ఆర్జీల పరిష్కారం
- ◆ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతిపత్రం
- ◆ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజా పాలనలో ప్రజల అర్జీలను పరిష్కరించడంలో ప్రజావాణి కార్యక్రమం సాగుతుందని, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. సోమవారం శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోరదేతో నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను జడ్సీ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు. పెండింగులో ఉన్న పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను కోరారు. అధికారులు అందరూ డివిజన్ల పరిధిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు.



# వైర్లెస్ చార్జింగ్ రంగంలో భావ్ సింగ్‌కు డాక్టరేట్

**గార్ల, నవభూమి, జూన్ 16:** ఎలక్ట్రిక్ వెహికిల్ అప్లికేషన్ కోసం ఇండక్టివ్ కపుల్డ్ వైర్లెస్ చార్జింగ్ అనే అంశంపై పరిశోధన చేసి విద్యుత్ వాహనాల అభివృద్ధికి మేలు కొల్పే దిశగా కృషి చేసిన గార్ల మండలం సీతంపేటకి చెందిన భావ్ సింగ్ కు ఓయు హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, బాసర లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి అధిపతిగా పని చేస్తున్న భావ్ సింగ్ వైర్లెస్ చార్జింగ్ రంగంలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన లో విజయం సాధించిన భావ్ సింగ్ కు హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు జి. సురేష్ బాబు, బి. మంగు మార్గ దర్శకత్వం చూపారు. హైదరాబాద్ లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో భావ్ సింగ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వాహకులు డాక్టరేట్ పట్టా ప్రదానం చెయ్యగా ప్రొఫెసర్లు గోవర్ధన్, మురళీధరేషన్ లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భావ్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు నూతన పరికల్పనలు పరిచయం చేయడం, పరిశోధనలతో సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలు అందించడమే నా లక్ష్యమన్నారు.




## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 16:** వర్షాకాలంలో వరద నీరు నిలవకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, హైడ్రా సిబ్బందితో జోనల్ కమిషనర్ సమావేశం నిర్వహించారు. సరైన నీటి పారుదల నెట్‌వర్క్, క్లియర్ వాటర్ లాగింగ్ పాయింట్లను నిర్ధారించడానికి అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జడ్సీ సూచించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి, చందానగర్, రామచంద్రాపురం-పటాన్ చెరు, యూసుఫ్ గూడ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో ఘనంగా శ్రీ రుద్ర చండి హెూమం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జర్నలిస్టు నాయకులు తెల్లారి కృష్ణ



**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐ డి యల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో శ్రీ రుద్ర చండి హెూమం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి రుద్రాభిషేకం లో, పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను తీసుకొని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాశెట్టి నర్సింగ్ రావు, సప్పిడి వెంకటేష్, సప్పిడి భాస్కర్, సప్పిడి వినోద్, సప్పిడి విశ్వనాధ్, నరేందర్, రామ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల సమస్యలు పర్కిష్కరించాలి

**గార్ల, నవభూమి, జూన్ 16:** భూ భారతి గ్రామసభల్లో దరఖాస్తు దారుల భూ సమస్యలతో పాటు అన్ని వర్గాల రైతుల దరఖాస్తులను స్వీకరించాలని డిమాండ్ చేస్తూ న్యూ డెమోక్రసి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన రైతులు గార్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి న్యూ డెమోక్రసి మండల కార్యదర్శి జి. సక్రు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ తప్ప పరిష్కారం చూపక పోగా గిరిజనేతరుల దరఖాస్తులను నిరాకరించడం సరైన విధానం కాదన్నారు. దరఖాస్తు చేసుకొన్న ప్రతి రైతుకు రశీదు అందించి భూముల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# భద్రతను పెంచే లక్ష్యంతో సీసీటీవీ కెమెరాలు ప్రారంభం

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**కూకట్‌పల్లి, జూన్ 16 ( నవభూమి ప్రతినిధి) :** ప్రజా భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్, చరబండరాజు నగర్ పరిసరాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలను సోమవారం సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...నేరాల నివారణకు సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పోలీసులు చేపడుతున్న భద్రతా చర్యల పట్ల ప్రజల్లో అవగాహన పెరుగుతున్నదని పేర్కొన్నారు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా సీసీటీవీలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం విరాళంగా సహకరించిన స్థానిక బీజేపీ నేత ప్రమోద్ మోడీను సీఐ నర్సింహా రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే వివిధ కాలనీల్లో సీసీటీవీ నెట్‌వర్క్ విస్తరిస్తున్నట్లు పేర్కొన్న ఆయన, సీసీ కెమెరాలు



నేరాలను గుర్తించడంలో, పోలీసులు వేగంగా స్పందించేందుకు కూడా ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ అరుణ్ జ్యోతి, ప్రమోద్ మోడీ, కిరణ్, శివరాంజనిలతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాతన ఆలయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ■ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్‌పల్లి, జూన్ 16 (నవభూమి ప్రతినిధి) :** పురాతన దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతిబింబమని, వాటిని కాపాడటం ప్రతి ఒక్కరికి బాధ్యతగా భావించాలన్నారు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఐడియల్ రంగాధముని చెరువు రోడ్డులో ఉన్న శ్రీ పాప నాశేశ్వర దేవాలయంలో నిర్వహించిన శ్రీ రుద్ర చండి హెూమం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాప నాశేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించిన డా. సత్యం శ్రీరంగం, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ...ఈ ఆలయం ఎంతో ప్రాచీనమైనదని, ఇలాంటి దేవాలయాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. మన వారసత్వాన్ని భావితరాలకు అందించాలంటే ఇలాంటి పుణ్యక్షేత్రాలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాళ్లు జోజమ్మ, భారతమ్మ, సుంకన్న, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యునిస్టులతోనే హక్కుల సాధన

### ◆ సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు



**చింతకాని, నవభూమి, జూన్ 16:** దేశంలో కార్మికులు, కర్షకులు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సోమవారం సిపిఐ చింతకాని మండల 17వ మహాసభ లచ్చగూడెం గ్రామంలో అమరజీవి బాల నాగేందర్ రెడ్డి ప్రాంగణంలో కూచిపుడి రవి, మార్గం శ్రీను,గుండ్ల బేబీ రాణి ల అధ్యక్షతన జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని బాగం హేమంత రావు ఆవిష్కరించారు. అమర వీరుల స్మారక స్తూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ వందేళ్లుగా సిపిఐ, కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏమి చేశాయని కొంత మంది అవివేకులు మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. భారతదేశ. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల, కార్మికుల, కర్షకుల హక్కుల కోసం అనునిత్యం సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూ నిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయడం వల్లనే దేశంలో జమీందారులు, జాగీర్దారులు, పటేల్ పట్వారీ వ్యవస్థలు రద్దయ్యాయన్నారు. ఎంతో మంది భూములు లేని పేదలకు భూములు కల్పించిందన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కుల చట్టాలను కల్పించుకున్నారు. సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు అజరామరమన్నారు. ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ అవశ్యకత గురించి తెలపాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో రాచరిక వ్యవస్థను నిర్మూలించడానికి నైజాం నిరంకుశ పాలనను పారద్రోలడానికి సిపిఐ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. కమ్యూ నిస్టు పార్టీ చేసిన పోరాటాలు నేటి యువత తెలుసుకోవాలన్నారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలపై పోరాటాలు సాగించాలన్నారు. సిపిఐ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేద ప్రజలకు ఇండ్లు కట్టించాలని మొట్టమొదటి సారి అసెంబ్లీలో ప్రస్తావించింది కమ్యూనిస్టులేనని ఆయన తెలిపారు. 1973లో ప్రతిపక్ష నేతగా ఉన్న సిపిఐ శాసన సభ్యులు మహ్మద్ రజబ్ధలీ పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఐదువేలు మంజూరు చేయా లని అడగగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఒప్పుకున్నారన్నారు. అప్పుడు కమ్యూనిస్టులు అడిగిన ఐదువేల రూపాయల నుంచి ఇప్పుడు ఐదు లక్షల వరకు ఇల్లు కట్టు కోవడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందంటే అది కమ్యూనిస్టుల చలువేన న్నారు. 2006లో రైతులకు రుణమాఫీ చేయా లని బ్యాంకుల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తే అవహేళన చేశారని రైతులకు రుణమాఫీ ఎలా చేస్తారని ఎద్దేవా చేశారన్నారు. ఇప్పుడు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ ఆస్తులు కార్పొరేట్ లకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. బీజేపీ హయాంలో మతోన్మాదం హెచ్చుమీరు తుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యా రన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కేసిఆర్ కు పట్టిన గతి పడుతుందన్నారు. ఆరుగ్యారెంటీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా తక్షణమే అమలు చేయాలన్నారు. పంటల భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలన్నారు.